14న జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-విజయనగరం

విజయనగరం ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్ అధ్యక్షతన ఈనెల 14న జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో మధ్యాహ్నం 12గంటల నుంచి జరుగుతుందని డ్వామా పీడీ, దిశా కమిటీ జిల్లా నోడల్ అధికారి జి. ఉమా పరమేశ్వరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరాలు 2022-23, 2023-24 (త్రైమాసిక) కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, నిధుల వినియోగం, అభివృద్ధి తదితర అంశాలు చర్చకు వస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జలజీవన్ మిషన్, అమత్, మధ్యాహ్న భోజన పథకం, బేటీ బచావో బేటీ పడావో, ఎంపీ లాడ్స్ తదితర 41 కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష ఉంటుందని వివరించారు. సమావేశానికి ఎమ్‌పి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్‌పి చైర్మన్, ప్రజాప్రతినిధులు, -అధికారులు హాజరవుతారని తెలిపారు.

మడ్డువలస ప్రాజెక్టులో అడుగంటిన నీరు

మడ్డువలస ఆయకట్టుకు సాగునీరందేనా?

- మరమ్మత్తుల పేరుతో ప్రాజెక్టులో నీటిని ఖాళీ చేసిన అధికారులు
- ప్రధాన మరమ్మత్తు పనులు నేటికీ ప్రారంభం కాని పరిస్థితి
- పైపైన పెయింటింగులతో మెరుగులు దిద్దుతున్న వైనం
- ఖరీఫ్‌కు సాగునీటిపై రైతుల ఆందోళన

ప్రజాశక్తి-వంగర

గొర్లె శ్రీరాములు నాయుడు మడ్డువలస ప్రాజెక్టు నుంచి దిగువ ఆయకట్టుకు ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగునీరు అందుతుందో లేదోనన్న విషయం ప్రశ్నార్థకంగా ఉంది. ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో అధికారులు ప్రాజెక్టులో ఉన్న నీటినంతటిని ఇప్పటికే పూర్తిగా ఖాళీ చేసేశారు. ప్రాజెక్టు మరమ్మతు పనులు మాత్రం నేటికీ ప్రారంభం కాలేదు. పెయింటింగ్ పనులతో పైపైనే మెరుగులు దిద్దుతున్నారే తప్ప ప్రధాన పనులు ఏవి కూడా ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో ఇంతకీ ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు సాగునీరు అందుతుందో లేదోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

వంగర మండలంలోని మడ్డువలస ప్రాజెక్టును 20 ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రధాన గేట్లు, రోప్స్, సీల్స్, పెయింటింగులు పూర్తిగా పాడైపోవడంతో వీటిని బాగు చేసేందుకు ప్రభుత్వం ఆరు నెలల క్రితం రూ. 1.80 కోట్లు మంజూరు చేసింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రధాన మరమ్మతు పనులేవీ ప్రారంభం కాకపోవడంతో అధికారులు తీరుపై పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నుంచి దిగువ ఆయకట్టుకు ఫేజ్1 లో వంగర, రేగిడి, సంతకవిటి మండలాలతోపాటు, శ్రీకాకుళం జిల్లాలో గల జి.సిగడాం, పొందూరు మండలాలకు సంబంధించి 24 వేల ఎకరాలకు పైబడి సాగునీరు అందించాల్సి ఉంది.ప్రస్తుతం ప్రాజెక్టులో ఏమాత్రం కూడా నీరు లేదు. కొద్ది రోజుల తర్వాత మరమ్మత్తులు పనులు పూర్తి చేసినా, వర్షాలు అధికంగా కురిసి ఎగువ ప్రాంతాల నుంచి వరదలు వస్తేనే ప్రాజెక్టులో నీరు నిల్వ చేసి కాలువల ద్వారా విడిచిపెట్టేందుకు అవకాశం ఉంటుంది. లేదంటే రైతులకు సాగునీరిచ్చే పరిస్థితి లేదు.

మరో పక్క ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతోంది. అధికారులు ఈ ఏడాది సకాలంలో సాగునీరు అందిస్తారో లేదో అన్న విషయమై స్పష్టత లేకపోవడంతో ఆయకట్టు రైతులంతా ఏ పంటలు సాగు చేయాలో తెలియక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎప్పటికైనా అధికారులు స్పందించి సాగునీరు సకాలంలో అందిస్తారా లేదా అనే విషయం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

సాగునీరందించేందుకు చర్యలు చేపడతాం

ప్రాజెక్టు వద్ద ప్రస్తుతం పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి. రోప్స్, సీల్స్, మరమ్మత్తుల ప్రధాన పనులు ప్రారంభిస్తాం, ఇవి పూర్తి చేసి సాగునీరు అందించేందుకు చర్యలు చేపడతాం, సమయం పడుతుంది.

నర్మదా పట్నాయక్,
డిఇఇ మడ్డువలస ప్రాజెక్టు.

ముందుకు సాగని గృహనిర్మాణం

- 10,136 ఇళ్లకు నిర్మించినవి 76 మాత్రమే
- మౌలిక సదుపాయాలూ అంతంతే
- రాష్ట్రంలో అతిపెద్ద లేఅవుట్ గుంకలాంలో దుస్థితి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

పంచపాండవులు ఎంత మంది అంటే మంచం కోళ్ల మాదిరిగా మూడేనంటూ ఒక్క చూపుడు వేని చూపించాడట వెనుకటి ఓ వ్యక్తి. అచ్చంగా అలాగే ఉంది మన జిల్లా గృహ నిర్మాణ లెక్కలు. ఇళ్ల నిర్మాణంపై అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు కోటలు దాటుతున్నా ఆచరణ గడప దాటడం లేదు. దీంతో, సామూహిక గృహ ప్రవేశాల మాట సాగదీతగా మారింది. జిల్లా వ్యాప్తంగా 77,205 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 34వేల వరకు ఇళ్లు జగన్న లేఅవుట్లలోనివే. మిగిలిన ఇళ్లు లబ్ధిదారులు తమ సొంత స్థలాల్లో నిర్మాణాలు చేపట్టారు. వీటిలో జగనన్న లేఅవుట్లలోని గృహ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. రాష్ట్రంలోనే అతిపెద్ద లేఅవుట్‌గా చెప్పుకుంటున్న గుంకలాం లేఅవుట్‌లో నిర్మాణాలు మచ్చుతునకగా చెప్పుకోవచ్చు.

2020 డిసెంబర్ 31న సాక్షాత్తు సిఎం జగన్మోహన్‌రెడ్డి పట్టాలు జారీచేసిన ఈ లేఅవుట్లో 12,216 ప్లాట్లు పంపిణీ చేయగా, వీటిలో 10,136మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో 10,020 ఇళ్లు ప్రారంభమైనట్టు అధికారులు చెబుతున్నారు. ఇందులో కాంట్రాక్టర్ చేపట్టినవి 7,289 ఇళ్ల కాగా, మిగిలినవి లబ్ధిదారులు సొంతంగా చేపట్టారు. వీటిలోనూ 1862 తవ్వకాలు చేపట్టి వదిలేశారు. 1696 ఇళ్లు పునాదుల స్థాయిలోనే నిలిచిపోయాయి. స్లాబ్ లెవెల్‌లో 144, స్లాబ్ పూర్తిచేసినవి 76 ఉన్నాయి. పూర్తిగా నిర్మాణం చేపట్టినవి కేవలం 242 మాత్రమేనని అధికారులు ధ్రువీకరిస్తున్నారు. దీన్నిబట్టి లబ్ధిదారులు నిర్మాణాల కోసం ఎంతలా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.1.80లక్షలు ఏమూలకూ సరిపోయే పరిస్థితి లేదు. దీనికితోడు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆయా నిర్మాణాలన్నీ పునాదులతోనే ఆగిపోయాయి. ముఖ్యంగా ప్రభుత్వం ఇస్తున్న డబ్బులతో ఎలాగూ ఇళ్లు పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం తరపున ఇళ్లు నిర్మించి ఇస్తామని మూడవ ప్రత్యామ్నాయానికే ఎక్కువ మంది మొగ్గుచూపారు. ఆ కాంట్రాక్టర్‌కు సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో ఆరు మాసాల క్రితమే పనులు నిలిపివేశాడు. ఇటీవల కాలంలో కొంత నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ అదుగో ఇదిగో అంటూ నెట్టుకొస్తున్నారని గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజినీర్లు చెబుతున్నారు. మరోవైపు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ.3కోట్లు ఖర్చుచేసినప్పటికీ కనీస అవసరాలు తీరలేదు. శివారు ప్లాట్లకు ముఖ్యంగా డి బ్లాక్‌కు నీరు, విద్యుత్ సదుపాయం లేదు. కాలువలు, రోడ్లు నిర్మాణం కూడా చేపట్టలేదు. నీరు, విద్యుత్ సదుపాయం లేకుండా నిర్మాణాలు ఎలా చేపడతామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బిపిఎం స్కూల్లో జగనన్న కిట్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

తొలిరోజు 50శాతమే హాజరు

విద్యార్థులకు జగనన్న కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వేసవి సెలవుల అనంతరం సోమవారం పాఠశాలలు తెరుచుకున్నాయి. నెలన్నర రోజులు తర్వాత పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు ఆనందంగా పాఠశాలలకు చేరుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో వారం రోజులు పాటు ఉదయం 7.30 గంటల నుంచి 11.30గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. అయితే ఎండల తీవ్రత, తొలిరోజు కావడం వల్ల విద్యార్థులు పూర్తి స్థాయిలో బడులకు హాజరు కాలేదు. జిల్లా వ్యాప్తంగా 50 శాతానికి మించి తొలిరోజు హాజరు నమోదు కాలేదు. మొదటి రోజు ఎటువంటి పాఠ్యంశాల బోధనా జరగలేదు. వచ్చిన విద్యార్థులందరికీ జగనన్న కిట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు బదిలీపై రావడం, కొత్త వారు కావడంతో పరిచయ కార్యక్రమం జరిగింది.

తోటపల్లి నీరు విడుదల

ప్రజాశక్తి - గరుగుబిల్లి

ఖరీఫ్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ పనులకు నెల రోజులు ముందుగానే రైతులకు సాగు నీరు విడుదల చేస్తున్నట్టు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ నుంచి సోమవారం సాగునీరు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థుల మేరకు, ఇరిగేషన్ అధికారుల సూచన మేరకు సాగునీటిని ముందుస్తుగానే విడుదల చేస్తున్నామన్నారు. మెయిన్ కాలువ ద్వారా పాలకొండ వైపు నీరు అందించే విషయంలో అధికారులు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. రూ.120 కోట్లతో కొత్త ఆయకట్టుకు నీరందించే పనులకు నిధులు మంజూరు చేశామన్నారు.

నిర్లక్ష్యం వహించే సిబ్బందికి నోటీసులు

జగనన్నకు చెబుదాంలో కలెక్టర్

గ్రీవెన్సులో సమస్యలు వింటున్న కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం

ప్రజల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే వినతుల పరిష్కారంలో సరైన రీతిలో చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించే ప్రభుత్వ శాఖల సిబ్బందికి ఛార్జ్‌మెమోలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులకు సరైన పరిష్కారం చూపకుండానే మూసివేయడం వల్ల ఆయా పిటిషనర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తరచూ ఒకే సమస్యపై వినతులు పదే పదే అందిస్తున్నారని చెప్పారు. పిటిషనర్‌కు సంతృప్తి కలిగించే విధంగా ఆయా శాఖలు చర్యలు చేపట్టాలన్నారు. వినతుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయి ఆయా గ్రామాలు, వార్డుల్లో విచారణకు వెళ్లేటపుడు పిటిషన్ దారులకు సంబంధిత సమాచారం ఇవ్వాలన్నారు.

మండలాల ప్రత్యేకాధికారులు వివిధ శాఖల ద్వారా పిటిషన్లు పరిష్కరిస్తున్న తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. గత వారం రోజుల్లో పిటిషన్ దారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైన వినతుల పరిష్కారంపై స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీసు, గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గనులు, ఉపాధిహామీ, వ్యవసాయం, జలవనరులు, సర్వే భూరికార్డులు, బి.సి.సంక్షేమం, జిల్లా ఆసుపత్రుల సేవలు, విద్యుత్ తదితర శాఖలకు అసంతృప్తి వ్యక్తమైన వినతులపై సమీక్షించారు. వినతుల వారీ పరిష్కారానికి ఏ చర్యలు చేపట్టారు.

. గ్రీవెన్స్ కు 217 వినతులు

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ కార్యక్రమానికి వివిధ సమస్యలపై 217 వినతులు అందాయి. ఇందులో రెవిన్యూశాఖకు సంబంధించి 152 వినతులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, ఆర్‌డిఒ ఎంవి సూర్యకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, పద్మలీల, బి.సుదర్శన దొర తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా అధికారులంతా పాల్గొన్నారు.

అధికారులదే బాధ్యత

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు దారులను శత శాతం సంతృప్తి చెందేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.మండల ప్రత్యేకాధి కారులు, ఆర్‌డిఒలు, తాహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంఇఒలు, మండల ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫిర్యాదు దారులు శతశాతం సంతృప్తి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, సూచించారు.కొంతమంది ఈ కార్యక్రమాన్ని నిర్లిప్తంగా తీసు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు బాధ్యత వహించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే మండల స్థాయి అధికారుల పైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, సిపిఒ బాలాజీ, జిల్లా అధికారుల, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్వాహకులను అరెస్టు చేయాలి

విజయనగరం టౌన్ : జనావాసాల మధ్య నిర్వహిస్తున్న అక్రమ వాటర్ ప్లాంట్‌ను తక్షణమే సీజ్ చేసి, నిర్వాహకులను అరెస్ట్ చేయాలని కోరుతూ సోమవారం స్పందనలో కలెక్టర్‌కు పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు యుఎస్ రవికుమార్, రెడ్డి శంకర్రావు కోరారు. నగరంలోని అయ్యప్ప నగర్‌లో స్థానికులు, పట్టణపౌర సంక్షేమ సంఘం నాయకుల పోరాట ఫలితంగా స్వాతి ప్యూర్ ఫైడ్ వాటర్ ప్లాంట్‌ను అధికారులు సీజ్ చేశారని, కానీ ఆ తాళాన్ని విరగ్గొట్టి అదే రోజు సాయంత్రం నుంచి నిర్వాహకులు నీటి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. అయ్యప్ప నగర్ వాసులకు నీటి సమస్యకు కారణమైన నిర్వాహకులను తక్షణమే అరెస్ట్ చేయాలని, వాటర్ ప్లాంట్‌ను సీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. నెల రోజులు గా ప్రజలు పోరాడుతున్నా అక్రమ వాటర్ ప్లాంట్ రద్దు చేయలేదని, అధికారులు నోటీసు ఇచ్చినా అక్రమ వాటర్ ప్లాంట్ యజమానులు వాటిని లెక్క చేయక పోవడము సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కలుగ చేసుకొని అక్రమ వాటర్ ప్లాంట్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతినిచ్చిన వారిలో నారాయణరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

గడప గడపకూ కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

57వ సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇంచార్జ్ బోడసింగి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం ప్రారంభం

నగరంలోని 25వ డివిజన్ రంగాల వీధిలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ రూ.14.5 లక్షలతో ఈ సామాజిక భవనం నిర్మించారన్నారు. స్థానికులకు ఎన్నో ఏళ్లనాటి కలను వీరభద్రస్వామి నెరవేర్చారని అన్నారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి మాట్లాడుతూ తమ కోరిక మన్నించి సామాజిక భావన నిర్మాణానికి చొరవ చూపిన కోలగట్లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, డివిజన్ ఇంచార్జ్ యడ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రామాలయానికి లక్ష విరాళం

జొన్నగుడ్డి రుప్ప వీధిలో రామాలయ పునర్నిర్మాణానికి కోలగట్ల వీరభద్ర స్వామి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలకు డ్వాక్రా మహిళల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

లక్కవరపుకోట మండలం కల్లేపల్లి గ్రామంలో 38 పొదుపు సంఘాల డబ్బులు రూ.70 లక్షలు అక్రమాలకు పాల్పడిన సిసి ఈశ్వరరావు, బుక్ కీపర్‌లు గాడి చినతల్లి, గోకాడ మహేశ్వరిని వెంటనే అరెస్ట్ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గాడి అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఐద్వా ఆధ్వర్యాన ఆ గ్రామ మహిళలు ధర్నా చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కల్లేపల్లిలో 38 పొదుపు సంఘాల గ్రూపులకు రుణాలు ఇవ్వకుండానే రుణాలు ఇచ్చామని చెప్పి సంఘాలకు నోటీసులు పంపించి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన వారిని అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని, పొదుపు సంఘాల మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ధర్నాలో పొదుపు సంఘాల మహిళలు కోరాడ దీప,ఎం.లక్ష్మి, వరలక్ష్మి, సంధ్య, దేవుడమ్మ, సూరమ్మ, పావని, ఐద్వా నాయకులు వి.లక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఐద్వా నాయకులు, డ్వాక్రా మహిళలు

బెల్లం తయారీ రైతులను ఆదుకోవాలని ధర్నా

ధర్నా చేస్తున్న జనసేన నాయకులు, బెల్లం రైతులు

బొబ్బిలి నియోజకవర్గంలో సేంద్రియ విధానంలో బెల్లం తయారు చేసిన రైతులను ఆదుకోవాలని కోరుతూ జనసేన ఆధ్వర్యాన కోమటిపల్లి, ముగడ గ్రామాల రైతులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి పాలూరి బాబు, నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహనరావు మాట్లాడుతూ బెల్లం తయారు చేసి 6 నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం టిటిడి బోర్డు, జిల్లా అధికార యంత్రాంగం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి బొత్స సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే చినప్పలనాయుడుకు వినతినిస్తే తమకు సంబంధం లేదని, టిటిడితో మాట్లాడుకోండని రైతులకు జవాబివ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రైవేట్ వ్యక్తలకు చెప్పి ఏదొక ధరకు అమ్మి పెడతామనడం బాధ్యతా రాహిత్యమని అన్నారు. వెంటనే రైతుల నుంచి బెల్లం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బెల్లం రైతులు, జనసేన నాయకులు తుమ్మిలక్ష్మి, మిడతాన రవి, సంచాన గంగాధర్, తుమ్మగంటి సూరినాయుడు, పోతల శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పాఠశాలలు

బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు గేదెల సత్యం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరం కలసికట్టుగా అంతం చేయాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు గేదెల సత్యం అన్నారు. డిస్ట్రిక్ట్ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అనే గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్యం మాట్లాడుతూ బాలల జీవితానికి, వారి హక్కులకు భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యతని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాలల హక్కుల విభాగం, పోలీస్ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత బాల కార్మికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు వివిధ అంతర్జాతీయ నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక లేమి వంటి కారణాల రీత్యా బాల కార్మిక వ్యవస్థ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ చైర్మన్ పి.చిట్టిబాబు మాట్లాడుతూ 18ఏళ్లలోపు బాలలతో పనులు చేయించడం చట్ట రీత్యా నేరమన్నారు. జూన్ నెలను బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మాసంగా నిర్ణయించి చైతన్య కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ అసోసియేట్ జిల్లా చైర్మన్ బవిరెడ్డి శంకరరావు, విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు బొంగ బాను మూర్తి, న్యాయవాది పైల సురేష్ కుమార్, డొమెస్టిక్ వర్కర్స్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి తదితరులు మాట్లాడారు.

బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడకు చెందిన క్రాఫ్ సంస్థ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, పలు సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం జెడా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలలుకోసం రూపొందించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని, 2025 నాటికి పూర్తిస్థాయి లో బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని కోరారు. రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత సమాజం నిర్మించాలంటే బాలలు పనికి కాకుండా పాఠశాలలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి.హిమబిందు,. సభ్యులు భవాని, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఎటి శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి అల్లు సత్యనారాయణ, నాగరాజు, సంధ్య,వెంకటరావు, న్యాయశాఖ, చైల్డ్ లైన్, ఎన్జీవో యూత్ క్లబ్, ఎస్‌బిసిసి జిల్లా కో ఆర్డినేటర్ బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాది సత్యం, చిట్టిబాబు, సురేష్‌కుమార్

భోగాపురం తహశీల్దార్‌గా బంగార్రాజు

బాధ్యతలు స్వీకరిస్తున్న బంగార్రాజు

భోగాపురం: స్థానిక తహశీల్దార్‌గా చింత బంగారురాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు విజయనగరం తహశీల్దార్‌గా పనిచేసిన ఆయన బదిలీపై భోగాపురం వచ్చారు. ఇక్కడ పనిచేసిన కోరాడ శ్రీనివాసరావు విజయనగరం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బంగారు రాజు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. ఆయనకు డిప్యూటీ తహశీల్దార్ ఎస్ శ్రీనివాసరావు, ఆర్ఐ, విఆర్వోలు సిబ్బంది స్వాగతం పలికారు.

కొత్తవలస: స్థానిక తహశీల్దార్‌గా శ్రీనివాస్ మిశ్రా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బొండపల్లి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి ఆయన వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అంతా సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించవచ్చు అని, అందుకు అనుకూలంగా అందరూ సహకరించాలని కోరారు.

బానాదిలో రీ సర్వేపై గ్రామసభ

వేపాడ: మండలంలోని బాణాది గ్రామంలో ప్రభుత్వము చేపట్టిన సమగ్ర భూ సర్వే గూర్చి గ్రామ సర్పంచ్ కర్రీ యశోద ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఇంఛార్జి తహశీల్దార్ సన్యాసినాయుడు మాట్లాడుతూ భూ సర్వే నిమిత్తం రైతుల భూముల్లోకి అధికారులు వచ్చినప్పుడు ఆ భూములకు సంబంధించిన రైతులు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ గ్రామ సభలో గ్రామ రెవెన్యూ అధికారితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చందులూరులో మంచినీరు సరఫరా

లక్కవరపుకోట: మండలంలోని చందులూరు పంచాయతి ప్రజలకు టిడిపి యువనేత గొంప కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మంచినీటి సరఫరా చేశారు. గత పది రోజులుగా కులాయిలు ద్వారా తాగునీరు రాకపోవడంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు నీటి ట్యాంకర్‌ను పంపి సరఫరా చేసినట్లు టిడిపి యువజన నాయకులు గనివాడ సతీష్ తెలిపారు. నీటి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ప్రతిరోజు తమ గ్రామానికి మంచినీటి ట్యాంకర్‌ను పంపే విధంగా తమ నాయకుడు గొంప కృష్ణ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గేదెల అర్జునరావు, గనివాడ రాము, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సామూహిక ద్రవ జీవామృతం తయారీ

కొత్తవలస: మండలంలోని చీడివలసలోని గ్రామ సంఘం, సభల సంఘ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో పొలంబడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఏపిఎం ఎ.వెంకటరమణ ఆధ్వర్యంలో జీవామృతం తయారీ చేశారు. గ్రామంలోని సజ్జ నారుమడిలో రైతులకు ఎండ తీవ్రత నుంచి సజ్జ నారుమడిని రక్షించడానికి ద్రవ జీవామృతం 'అమృతం' లాంటిదని మొక్కలకు కావలసిన పోషక పదార్థాలను అందజేస్తూ మొక్క పెరుగుదలకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ద్రవ జీవామృతం వల్ల సూక్ష్మజీవులు భూమిలో వృద్ధి చెంది భూమిలో ఉన్న సంక్లిష్ట కర్బన పదార్థాలను సరళ కర్బన పదార్థాలుగా మార్చి మొక్కకు కావలసిన పోషక పదార్థాలను అందజేస్తాయని ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ కోఆర్డినేటర్ బి.గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కోటి బాబు, సైంటిస్ట్ ఫార్మర్, మహిళా రైతులు పాల్గొన్నారు.

ఎపిజిగా సత్యవతి బాధ్యతల స్వీకరణ

వంగర: స్థానిక ఎపిజిగా సత్యవతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎపిజి సామంతుల సంగంనాయుడు అల్లూరి సీతారామరాజు జిల్లా బదిలీ కావడంతో దత్తిరాజేరు మండలం ఎపిజిగా పని చేసిన సత్యవతి బదిలీపై ఇక్కడకు వచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి హామీ జాబు కార్డులు మంజూరు చేసి పని కల్పిస్తామన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

బొబ్బిలి: సిఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సోమవారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు. తెర్లాం మండలం నందిగాం గ్రామానికి చెందిన దత్తి పార్వతి వైద్య ఖర్చులకు సిఎం సహాయనిధి రూ.1.40లక్షలు మంజూరైంది. చెక్కును పార్వతికు ఎమ్మెల్యే శంబంగి అందజేశారు. పేదలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో నందిగాం సర్పంచ్ ఆర్నెపల్లి గంగ, వైసిపి నాయకులు హృత్యుంజయ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపిపి

బొండపల్లి: స్పందన వేదికగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎంపిపి చల్ల చలంనాయుడు అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిడిఒ వైబి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఇచ్చిన వినతులను సంబంధిత శాఖాధికారులకు బట్వాడా చేసి పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ వేదికను వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఎంపిడిఒ వైబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు స్పందనపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలన్నారు. తహశీల్దారు ప్రసాద్ రావు మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యల సాధ్యా సాధ్యాలను పరిశీలించి పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో వ్యవసాయాధికారి మల్లిఖార్జునరావు, గృహ నిర్మాణ శాఖ ఎఇ రామరాజు, ఎపిఒ బి. కృష్ణవేణి, ఎపిఎం సులోచన తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా టిడిపి

మెంటాడ: అగ్ని ప్రమాద బాధితులకు టిడిపి అండగా ఉంటుందని పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని కొండలింగాలవలస అగ్నిప్రమాద బాధితులను ఆమె సోమవారం పరామర్శించి నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకుల అందించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ పక్కా ఇల్లు లేక ఎంతోమంది గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారికి కూడా ఇల్లు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లును కోల్పోయిన భాదితులకు ప్రభుత్వమే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జి.ప్రవీణ్, డి.అనిల్ కుమార్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 17 నుంచి ఓటర్ల జాబితా సవరణ

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం: అక్టోబరు 17 నుంచి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముందస్తుగా ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు, బిఎల్ఒలకు శిక్షణా కార్యక్రమంతో, ఇప్పటికే జిల్లాలో ప్రీ రివిజన్ ప్రక్రియ శాఖాపరంగా ప్రారంభమయ్యిందని తెలిపారు. దీనిలో భాగంగా జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు బిఎల్ఒలు ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. అక్టోబరు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటనతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండే వారందరికీ ఓటుహక్కు కల్పిస్తామని, దీనిపై విస్తత ప్రచారాన్ని నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని యువ ఓటర్లు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

రవాణా, హమాలీ ఛార్జీలు చెల్లించాల్సిందే

బొబ్బిలి: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఇచ్చిన రైతులకు రవాణా, హమాలీ చార్జీలు చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. హమాలీ, రవాణా చార్జీలు చెల్లించాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులు సొంతంగా రవాణా, హమాలీ ఛార్జీలు భరించి ధాన్యం తరలిస్తే రైతులకు ప్రభుత్వం నేరుగా ఆయా ఛార్జీలను చెల్లిస్తుందని ప్రకటించినా చెల్లించకపోవడం అన్యాయమన్నారు. రైతులకు చెల్లించాల్సిన రవాణా, హమాలీల చార్జీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అధికార పార్టీకి చెందిన నేతలు రైతులకు చెల్లించకుండా ఏజెన్సీల పేర్లతో మింగేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. హమాలీ, రవాణా చార్జీలు రైతులు బ్యాంక్ ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్‌డిఒ శేషశైలజకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎ.సురేష్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

1.42లక్షల మందికి జెవికె కిట్లు

జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మెరకముడిదాం: విద్యార్థులకు జెవికె కిట్లును పంపిణీ చేస్తున్న జెడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి - మెరకముడిదాం

గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు పునః ప్రారంభ రోజునే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేయడం గొప్ప విషయమని జిల్లా వ్యాప్తంగా 1.42లక్షల మందికి ఈ కిట్లును అందిస్తున్నామని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లును ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు మూడు జతల యూనిఫామ్, రెండు జతల షూష్, బెల్ట్, సాక్స్, స్కూల్ బ్యాగ్, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీస్ అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. యూనిఫామ్స్ కుట్టించు కోవటానికి స్టిచ్చింగ్ చార్జెస్ కూడా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాడ్డి కృష్ణవేణి, సర్పంచ్ గాబ్రియేల్, ఉప సర్పంచ్ తాడ్డి సత్యం నాయుడు, మండల నాయకులు ఎస్‌వి రమణ రాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల వెంకటరావు, సత్తారు జగన్ మోహనరావు, తాడ్డి చంద్రశేఖర్, సత్తారు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, ఎంఇఒ పి. రామారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: మండలంలోని కాపుశంభాం ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రాము, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీరాములు, సర్పంచ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని మాట్లాడారు. విద్యాకానుక కిట్లను విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉజ్వల భవిష్యత్ వైపు పయనించాలన్నారు.

డెంకాడ : మండలంలోని మోపాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం ఎంపిపి బంటుపల్లి వెంకటవాసుదేవరావు చేతులు మీదుగా విద్యార్థులకు విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లును విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.కవిత, ఉప సర్పంచ్ బి. సత్యన్నారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ టి. సుజాత, పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనకసింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.నాగకుమార్, పతివాడ గౌరీ, వైసిపి నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శృంగవరపు కోట: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల హెచ్‌ఎం సబ్బవరపు వెంకటరావు అధ్యక్షతల జగనన్న విద్యా కానుకను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి సన్యాసయ్య, ఎంపిటిసి కనకమహాలక్ష్మి, పిఎంసి కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, పిఎంసి సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రముఖ న్యాయవాది మండా కామేశ్వరరావు, మండా జోగారావు మాస్టారు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యా కానుక కిట్లు పంపినీ చేశారు. అలుగోలు పాఠశాలలో వైస్ ఎంపిపి సారికి వైకుంఠం నాయుడు, సర్పంచ్ అలుగోలు బంగారమ్మ సతి వాడ పాఠశాలలో సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపిటిసి రెడ్డి సత్య నారాయణ, నగర పంచాయతీ పరిధిలోని రామతీర్థం జంక్షన్ ఎంపిపి పాఠశాలలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, నాయకులు బూర సత్తిబాబు, సీతారామునిపేటలో టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు చేతులు మీదగా విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు బి. కాంతారావు, బి.జనార్ధనరావు ఉపాధ్యాయులు, పిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు విద్యా కానుక కిట్లును పంపిణీ చేశారు. సోంపురం, సింగరాయి, పాటూరు, జగ్గయ్యపేట పాఠశాలల్లో విద్యార్థులకు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వి. చిన్న రామ నాయుడు, సోంపురం, సింగరాయి, పాటూరు సర్పంచులు ఎం. గంగరాజు, ఎన్. వెంకటరావు, వెంకటలక్ష్మి, జగ్గయ్యపేట ఉప సర్పంచ్ వంటాకు శ్రీను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలో 81 పాఠశాలలో 6,305 విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేసినట్లు ఎంఇఒ ఎం వరప్రసాదరావు తెలిపారు. చాటాయవలసలో సర్పంచ్ కరణం గోవిందరావు, విద్యా కమిటీ ఆధ్వర్యంలో జగనన్న విద్య కానుకలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వావిలపల్లి లక్ష్మణరావు, శ్రీధర్ విద్య కమిటీ, సిఆర్‌పి జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బొండపల్లి: మండలంలోని అంబటివలస ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎంపిటిసి తాళ్ళపూడి అప్పల నాయుడు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉచితంగా అందిస్తున్న ఈ కానుకలను వినియోగించుకొని బాగా చదువు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తలి దండ్రులు, రౌతు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

వేపాడ: బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - భోగాపురం

జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల కన్వీనర్ బడ్డుకొండ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం పోలిపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంక్షేమ పథకాల బుక్ లెట్ ను అందజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరో అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కర్రోతు వెంకటరమణ, కర్రోతు శ్రీనివాసరావు, నాయకులు సుందర హరీష్, కర్రోతు శంకర్, పడాల భాను ప్రకాష్, పడాల శ్రీను, పతివాడ రామకృష్ణ, పిన్నింటి చిన్న, కర్రోతు పైడిరాజు, బంగారు రాజు, రాయి ఈశ్వరరావు, ఎంపిడిఒ అప్పలనాయుడు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎపిఒ ఆదిబాబు, ఎపిఎం రమణ, కార్యదర్శి రమణమ్మ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వంగర: వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. మండలంలోని కొండచాకరాపల్లిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. అంతకుముందు కొండచాకరాపల్లి నుంచి బంగారు వలస వెళ్లే 3.4 కిలోమీటర్ల రోడ్డు పనులకు ఎమ్మెల్యే కంబాల జోగులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. రైతులకు ఖరీఫ్ కు సంబంధించి వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు సంబంధించి రూ. 2.32 కోట్ల ఎబిబి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఉత్తరాంధ్ర సురేష్ ముఖర్జీ, వైసిపి మండల కన్వీనర్ కరణం సుదర్శన్ రావు, వివిధ శాఖల అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని చామలాపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీశారు. అర్హులై ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని వారు వివరాల కూడా సేకరించారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కోలా సతీష్, ఎంపిటిసి శామంతుల లక్ష్మి, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం కస్తూరి, ఎంపిపి సత్యవంతుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి 'గొంప' విరాళం

వేపాడ: మండలంలోని వీలుపర్తి పంచాయతీ పరిధిలోగల చామలాదేవి అగ్రహారంలో నిర్మించిన కోదండ రామాలయానికి టిడిపి నియోజకవర్గ యువ నేత గొంప కృష్ణ రూ. 10వేలు విరాళం అందించారు. సోమవారం ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు చేసి విరాళం నగదును కమిటీకి అందించారు. ఈ మహోత్సవంలో డిసిసిబి చైర్మన్ వేచలపు చిన్న రామనాయుడు, ఎంపిపి వైస్ పర్సన్ మూకల కస్తూరి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టిడిపి నాయకులు గుమ్మడి భారతి, సేనాపతి గణేష్, మంచిన అప్పలనూరిపాల్గొన్నారు.

భోగాపురం: ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ. 60వేలు ఆలయ కమిటీ సభ్యులకు టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారురాజు సోమవారం పోలిపల్లి తన స్వగృహంలో అందజేశారు. నెల్లిమర్ల మండలం పూతికపేట గ్రామంలో సింహాద్రి అప్పన్న, రామాలయం నిర్మాణాల కోసం ఈ సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీల రాములప్పడు, శీల పైడిరాజు, మద్దు సూర్యనారాయణ, యడ్ల లక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూసేకరణపై విచారణకు సిద్ధం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గజపతినగరం

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి చేపట్టిన భూ సేకరణలో అవినీతికి తావు లేదని దీనిపై విచారణ చేపట్టాలని తానే స్వయంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరినట్లు ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. తన నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేదని అవినీతిని సహించేది లేదని అన్నారు. నియోజకవర్గంలో తనకున్న మంచి పేరును చూసి ఓర్వలేక టిడిపి నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణలో నిజంగా అవినీతి జరిగి ఉంటే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. దీనిపై జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర ఇంఛార్జి వైవి సుబ్బారెడ్డిల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తన నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఏ అభివృద్ధి పనులనైనా నిబంధనలకు లోబడి జరుగుతున్నాయని ఇదే విషయాన్ని పనుల సమయంలో గుత్తేదారులకు కూడా తెలియజేయడం జరిగిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఐదేళ్లపలనలో మాజీ ఎమ్మెల్యే కె.ఎ నాయుడు భూ రికార్డులను తారుమారు చేశారని ఆరోపించారు. తాను భూదందా ఇసుక దందా చేసినట్లు గతంలో ఆరోపించిన కే ఏ నాయుడు ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. ఆరోపణలను అలవాట్లుగా చేసుకున్న తెదేపా నాయకులు ఇకనైనా అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలని హితబోధ చేశారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి గార తవుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, ఉప సర్పంచ్ మండల సురేష్, కర్రీ రాము నాయుడు, సర్పంచ్ కె.పైడుపునాయుడు,పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే జోగులుకు వినతినిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- రాజాం

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కంబాల జోగులుకు రాజాం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు సోమవారం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40వేల మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించడం లేదని అన్నారు. గతంలో అనేక తీర్పులలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు టైమ్ స్కేల్ అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా నేటికీ అమలు చేయలేదని గుర్తు చేశారు. శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో కార్మికులని నియమించకూడదని చట్టం చెబుతున్నప్పటికీ మున్సిపాలిటీ, కార్పొరేషన్, నగరపంచాయతీల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించి అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేష్, గిరిబాబు, చిన్నబాబు, కనకరాజు, గోపి, శ్రీనివాసరావు, భాస్కర్ రావు, దుర్గ, శంకర్, రాంబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాగు దారులకు పట్టాలివ్వాలని ధర్నా


తహశీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న రాములు

ప్రజాశక్తి- మెంటాడ

సాగుదారులకు పట్టాలివ్వాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ప్రజాసంఘాలు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి, గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ నాయకుల ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ మండలంలో కొండలింగా లవలస, ఉద్దంగి, ఆగూరు, ఆంద్ర, లోతుగెడ్డ, వాణిజ, జిటి పేట, జయతి, జక్కువ గ్రామాల్లో సుమారు 600 గిరిజన, హరిజన, ఇతర నిరుపేదలు ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వ, బంజరు, అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా రన్నారు. రెవెన్యూ అధికారులు సాగుచేస్తున్న వారిని గుర్తించి వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో గతనెల 5న వంటా వార్పు నిర్వహించామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు, ఆర్‌డిఒకు, జిల్లా కలెక్టర్ పలు మార్లు దరఖాస్తులు అందించామని చెప్పారు. అయినప్పటికీ పనులు జరగలేదని ఆయన ఆరోపించారు. రీ సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. వీటితోపాటు కబ్జా దారుల అధీనంలో ఉన్న అసైన్డ్ భూములు ప్రభుత్వం స్వాధీనం అర్హులైన పేదలకు పంచాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గిరిజన సంఘ కార్యదర్శి తామారాపల్లి సోములు, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరం

విజయనగరం టౌన్: ప్రముఖ రంగస్థలం కళాకారిణి కలగ కోటేశ్వరీదేవి 11వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన నేత్రవైద్య శిభిరాన్ని మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయరు కోలగట్ల శ్రావణి ప్రారంభించారు. సోమవారం 11వ డివిజన్లోని అశోక్ నగర్ లో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో రాజకుమార్ నేతత్వంలో నేత్ర వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయా యాదవ్, కోటేశ్వరీదేవి అభిమానులు, కళాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

తక్షణమే చర్యలు

విజయనగరం : స్పందన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్‌పి అస్మా ఫర్హాన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఎస్‌పితో పాటు ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి ఆర్.శ్రీనివాస రావు ఫిర్యాదులు స్వీకరించారు. బాధితుల సమస్యలు తెలుసుకొని సంబంధిత పోలీసుస్టేషన్‌ల అధికారులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని, చట్ట పరిధిలో ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఎఎస్‌పి ఆదేశించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ స్వాధీనత ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది, **మెయిన్‌రోడ్, విజయనగరం II బ్రాంచ్,** సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు **(పడాల రామునాయుడు)** మొత్తాన్ని తిరిగి చెల్లించనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **07-06-2023** తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం	ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్థి వివరణ
1) పడాల రాము నాయుడు s/o అప్పల స్వామి, వృత్తి : సుధా ఎంటర్‌ప్రైసెస్, ఎం.డి.ఓ.ఆఫీస్‌దగ్గర, గజపతినగరం మండలం, పురిటిపెంట గ్రామం, విజయనగరం జిల్లా-535270. 2) పడాల అరుణ W/o పడాల రాము నాయుడు, వృత్తి : సుధా ఎంటర్ ప్రైసెస్, ఎం.డి.ఓ. ఆఫీస్ దగ్గర, గజపతినగరం మండలం, పురిటిపెంట గ్రామం, విజయనగరం జిల్లా-535270. 3) పడాల శరత్ చంద్ s/o పడాల రామునాయుడు, వృత్తి : సుధా ఎంటర్ ప్రైసెస్, ఎం.డి.ఓ. ఆఫీస్ దగ్గర, గజపతి నగరం మండలం, పురిటిపెంట గ్రామం, విజయనగరం జిల్లా-535270.	రూ. Rs.74,15,562/- (రూపాయిలు డెబ్బై నాలుగు లక్షల పదిహేను వేల ఐదు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) ఋణ ఖాతా నెం. VZGRMTF1706270005 సూచన క్రింద డిమాండ్ నోటీసు తేదీ: 02.03.2023	స్థిరాస్తి యొక్క వివరణ- డాక్యుమెంట్ నంబర్ 1564/2017 విజయనగరం జిల్లా, గజపతినగరం ఉపజిల్లా, గజపతినగరం మండలం, పురిటిపెంట గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలాలో గల పట్టా నెం.231, సర్వే నెం. 200/7 మొత్తం విస్తీర్ణం ఎకరా 1.81 సెంట్లలో దక్షిణం వైపు వున్న విస్తీర్ణం. ఎకరా 0.15 సెంట్లు మరియు 0.12 సెంట్లు లేదా 580.8 చదరపు గజాల విస్తీర్ణంలో దాని తదుపరి దక్షిణభాగం ఆర్.సి.సి. భవనంతో పాటు గ్రౌండ్ మరియు 1వ అంతస్తు భవనంకు అసెస్‌మెంట్ నెం.609 మరియు 1394 నెంబర్లు గల ఆస్థికి సరిహద్దులు : తూర్పు: కర్రోతు వాసుదేవరావు గారి భూమి, దక్షిణ : మండల ప్రజా పరిషత్ ఖాళీ స్థలం, ప్రస్తుతం రోడ్డు, పడమర: ఎమ్.హేమలత గారికి చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం: 'బి' షెడ్యూల్ ప్రకారం బూర్లె అప్పల నాయుడు గారికి చెందిన ఆస్థి.

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్థిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్థిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.

తేది : 07-06-2023 ప్రదేశం : విజయనగరం — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేరాలు ఘోరాలు

మత్స్యకారులను దోచుకున్న స్వచ్ఛంద సంస్థ

భోగాపురం: పక్కా ఇల్లు నిర్మిస్తామని చెప్పి మండలంలోని తీర ప్రాంత గ్రామాలకు చెందిన మత్స్యకారులను చెన్నైకి చెందిన స్వచ్ఛంద సంస్థ నిలువునా దోచుకుంది. సుమారు 70 మంది మత్స్యకారుల నుంచి రూ.50 లక్షల వరకూ దోచుకున్నట్లు మత్స్యకారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ముక్కాం గ్రామానికి చెందిన పాస్టర్ విశాఖలోని ఒక ఎమ్మెల్యే కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థకు చెందిన ఎపి కోఆర్డినేటర్‌ను కలిశాడు. అనంతరం నగరంలో జరిగిన ఒక చర్చి ప్రార్ధనలో ఈ సంస్థ ప్రతినిధులు కలిశారు. పేదలకు పక్కా ఇల్లు కట్టిస్తామని అందుకు తమరు కొంత చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మీ సొంత స్థలంలో అర సెంటుకు రూ.60వేలు, సెంటుకు రూ.1.20లక్షలు చొప్పున చెల్లిస్తే తామే రూ. 10 లక్షలతో ఇల్లు నిర్మాణం చేపడతామని నమ్మబలికారు. ఇది నిజమేనని నమ్మిన పాస్టర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు సొమ్ము కట్టారు. ఇది తెలిసి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన చోడిపల్లిపేట, ముక్కాం, పెద్ద రాజుపాలెం గ్రామాలకు చెందిన సుమారు 70 మంది మత్స్యకారులు రూ. 50 లక్షల వరకు చెల్లించారు. అంతేగాక తాము నివసిస్తున్న పూరిపాకలను తొలగించారు. అయితే 5 నెలల గడిచినా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రాకపోవడంతో బాధితులు పాస్టర్‌ను ప్రశ్నించారు. అనంతరం ఆయనతో పాటు బాధితులు వారం రోజుల కిందట భోగాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అక్రమ మద్యంతో వ్యక్తి అరెస్టు

బొబ్బిలి: మండలంలోని సీతయ్యపేటలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యాపారి మజ్జి గౌరీశంకరరావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఇబి సిఐ ఆర్.జైభీమ్ చెప్పారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి 13 మద్యం సీసాలను సీజ్ చేశామన్నారు. పట్టణ, గ్రామాల్లో అక్రమంగా మద్యం, నాటుసారా విక్రయిస్తే 9440902372కు సమాచారం ఇవ్వాలన్నారు. దాడుల్లో ఎస్ఐ చిన్నంనాయుడు, సిబ్బంది చంద్రప్రసాద్, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

భోగాపురం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను భోగాపురం పోలీసులు పట్టుకున్నారు. ఇసుక అక్రమ తరలింపు నివారణ చర్యల్లో భాగంగా సోమవారం ఐదు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ల కాగితాలను పరిశీలించి ఎక్కడికి తరలిస్తున్నారనే వివరాలను సేకరిస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమ తరలింపునకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ కృష్ణమూర్తి హెచ్చరించారు.

బొబ్బిలి: మండలంలోని అలజంగి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఇబి పోలీసులు సోమవారం సీజ్ చేశారు. వేగావతి నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఇబి సిఐ జైభీమ్ చెప్పారు. డ్రైవర్ చందక శంకరరావును అదుపులోకి తీసుకున్నామని ఆయన తెలిపారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి: మండలంలోని వావిలిపాడు గ్రామంలో బోకము దేవుడకు చెందిన పూరిపాక సోమవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఉదయం 8 గంటల ప్రాంతంలో దేవుడు ఇంట్లో లేని సమయంలో ఈ ప్రమాదం జరగడంతో బట్టలు, గ్యాస్ పొయ్యి, మంచం, దాచుకున్న కొంత సొమ్ము కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.లక్ష వరకు నష్టం ఉంటుందని దేవుడు గ్రామ సచివాలయ విఆర్‌ఒక్‌కు ఫిర్యాదు చేశారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

బొబ్బిలిరూరల్ : మండలంలోని పిరిడి గ్రామంలో కొల్లి సత్యన్నారాయణ ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసిన పిడియస్ బియ్యాన్ని పౌర సరఫరా అధికారి సాయికృష్ణ సోమవారం సిబ్బందితో కలిసి పట్టుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 1750 కిలోల రేషన్ బియ్యాన్ని పట్టుకొని 6ఏ కేసు నమోదుచేశామన్నారు.అన